నేడే నమస్తే ఆటో షో

నమస్తే తెలంగాణ - తెలంగాణ టుడే ఆధ్వర్యంలో నిర్వహణ

- నల్లగొండ ఎన్‌జీ కాలేజ్ వేదిక.. రెండ్రోజులపాటు కార్యక్రమం
- ఒకే వేదికపైకి ప్రముఖ కంపెనీల కార్లు, ద్విచక్రవాహనాలు
- రుణ సదుపాయం కల్పించేందుకు బ్యాంకులు, ఫైనాన్స్‌సంస్థలు
- సందర్శకులకు ఉచిత ప్రవేశం.. లక్కీ డ్రా ద్వారా బహుమతులు

రామగిరి, ఏప్రిల్ 5 : అత్యాధునిక ఫీచర్స్‌తో కలిగి ఉన్న హైఎండ్ హెహికల్స్ కోసం చూస్తున్నారా? బెంజ్, ఆడి, ఓల్వో వంటి వాహనాలను లైవ్‌లో చూసి వివరాలు తెలుసుకోవాలంటే హైదరాబాద్ వరకూ వెళ్లాల్సిందేనా! అని మదన పడుతున్నారా? నచ్చిన వాహనం ఎంపిక చేసుకునేందుకు, వివిధ కంపెనీల ధరలు, ఫీచర్స్‌తో కంపేర్ చేసుకునేందుకు ఒక వేదిక ఉంటే బాగుంటుందని ఎప్పుడైనా అనిపించిందా! ఇలాంటి ఆలోచనలకు పరిష్కారంగానే నమస్తే తెలంగాణ – తెలంగాణ టుడే దినపత్రికలు ఆటోషో ఏర్పాటుకు శ్రీకారం చుట్టాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రముఖ కంపెనీల వాహనాలను సైతం వినియోగదారుల వెసులుబాటు కోసం నల్లగొండ జిల్లాకేంద్రానికి రప్పిస్తున్నాయి. నాగార్జున ప్రభుత్వ కళాశాల (ఎన్‌జీ) వేదికగా శని, ఆదివారాల్లో నిర్వహించే మెగా ఆటో షోను నిర్వహిస్తున్నాయి. శనివారం ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానున్నది. సందర్శకులకు ఉచిత ప్రవేశం కలదు. లక్కీ డ్రా ద్వారా బహుమతులు అందించనున్నారు. ప్రముఖ కంపెనీల కార్లు, ద్విచక్ర వాహనాలతోపాటు రుణ సదుపాయం కల్పించేందుకు బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు కూడా అందుబాటులో ఉండనున్నాయి. ఇప్పటివరకు నల్లగొండలో అందుబాటులోనేని మెర్సిడెజ్ బెంజ్, వోల్వో వంటి కంపెనీల వాహనాలను సైతం ఆయా కంపెనీలు ఆటోలో ప్రదర్శనకు ఉంచనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఆటో షో కొనసాగనున్నది.

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు మూడ్రోజులు సెలవు

బొడ్రాయిబజార్, ఏప్రిల్ 5 : ఈ నెల 7, 8, 9 తేదీల్లో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు సెలవు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి రాహుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7న ఆదివారం వారంతపు సెలవు, 8న సోమవారం అమావాస్య, 9న మంగళవారం ఉగాది పండుగ సందర్భంగా సెలవు ప్రకటించినట్లు వెల్లడించారు. రైతులు, వ్యాపారులు విషయాన్ని గమనించి సెలవు దినాల్లో మార్కెట్‌కు సరుకులు తీసుకొచ్చి ఇబ్బందులు పడవద్దని సూచించారు. ఈ నెల 10న బుధవారం మార్కెట్‌లో క్రయ విక్రయాలు తిరిగి ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.